సాక్షి
కర్నూలు
ఆదివారం ♦ 17 ♦ డిసెంబర్ ♦ 2023



మహానందిలో భక్తుల రద్దీ

మహానంది: శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకునేందుకు శనివారం మహానందికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి క్షీరాభిషేకం చేశారు.



దూసుకొచ్చిన మృత్యువు

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వంతెనపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. మృతులిద్దరూ బనగానపల్లె వాసులు.

8లో▸



ప్రియురాలిని చంపి..

కర్నూలులోని ఓ లాడ్జిలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి ప్రియురాలిని కత్తితో పొడిచి చంపి తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తోంది.

8లో▸

న్యూస్‌రీల్

గ్రూప్ -2 పరీక్షలకు ఉచిత శిక్షణ

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ -2 (ప్రిలిమినరీ) పరీక్షలకు ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పీ వెంకటలక్ష్మమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను నేరుగా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. లేని పక్షంలో పోస్టు ద్వారా బయోడేటా, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, విద్య, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను జతపరచి ఈ నెల 26వ తేదిలోగా పంపించాలని పేర్కొన్నారు. డిగ్రీ మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక ఉంటుందని, బీసీ స్టడీ సర్కిల్‌లోనే 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 08518236076 సంప్రదించాలన్నారు.

రేపు కలెక్టరేట్‌లో స్పందన

కర్నూలు(సెంట్రల్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా ఈ సోమవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ జీ.సృజన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల, డివిజన్, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా స్పందన కార్యక్రమం కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

4,192 మంది రైతులకు సూక్ష్మ సేద్యం మంజూరు

కర్నూలు(అగ్రికల్చర్): అవసరం ఉన్న ప్రతి రైతుకు సూక్ష్మ సేద్యం సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2023-24 సంవత్సరానికి జిల్లాలో 5వేల హెక్టార్లకు బిందు, తుంపర్ల సేద్యం కల్పించాలనేది లక్ష్యం. ఇప్పటికే 4,192 మంది రైతులకు 3,902 హెక్టార్లకు సూక్ష్మ సేద్యం మంజూరు కావడం విశేషం. ఆయా రైతులకు మెటీరియల్ సరఫరా, పొలంలో అమర్చే పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి శనివారం విలేకర్లకు తెలిపారు. 11,388 హెక్టార్లకు బిందు, తుంపర్ల సేద్యం కోసం రైతులు రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారని, ఇందులో 4,114.88 హెక్టార్లకు రైతులు నాన్ సబ్సిడీ అమౌంట్ కూడా చెల్లించారన్నారు. ఇప్పటి వరకు 3,668 హెక్టార్లకు మెటీరియల్ కూడా సరఫరా చేశామని, రైతుల పొలాల్లో మెటీరియల్ అమర్చే పనులు కూడా చురుగ్గా సాగుతున్నట్లు తెలిపారు. జనవరి 15లోపు లక్ష్యాలను అధిగమిస్తామన్నారు.

జీవాల పెంపకానికి రుణాలు

కర్నూలు(అగ్రికల్చర్): జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు, మేకల పెంపకానికి ఇక నుంచి రూ.20 లక్షలు, రూ.40 లక్షలు, రూ.60 లక్షలు, రూ.80 లక్షల రుణాలకు కూడా దర ఖాస్తు చేసుకోవచ్చని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రయ్య తెలిపారు. ఇప్పటి వరకు సైట్‌లో రూ.కోటి రుణానికి సంబంధించిన ఆప్షన్ మాత్రమే ఉందని, తాజాగా జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ అర్హతలను బట్టి మిగిలిన రుణాలకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రూ.50 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. రూ.కోటి రుణాలకు 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. వివరాలకు www.apurban.com లేదా 91823 07032 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

బాల కిశోరం.. సృజన వికాసం

- విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు
- రాష్ట్ర స్థాయికి తొమ్మిది ప్రాజెక్టుల ఎంపిక
- ఆకట్టుకున్న జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన



ప్రదర్శన తిలకించేందుకు క్యూ కట్టిన విద్యార్థినులు



వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

కర్నూలు సిటీ: రోజువారీ జీవన విధానంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కటి పరిష్కారాలు చూపారు. తమ అద్భుత మేధతో స్థానికంగా లభించే వనరులతో ప్రాజెక్టులు తయారు చేసి ప్రశంసలందుకున్నారు. గ్యాస్ లీకేజీని అరికట్టడం నుంచి... పంటలను కాపాడుకోవడం వరకు వివిధ రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గణితం, సైన్స్‌లో వినూత్న ఆవిష్కరణలు కిశోర బాలబాలికల ప్రతిభను చాటిచెప్పాయి. ఇందుకు శనివారం కర్నూలు ప్రభుత్వ(టౌన్ మోడల్)ఉన్నత పాఠశాల వేదికైంది. తొలుత పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి..అందులో ఉత్తమమైన వాటిని మండల స్థాయికి ఎంపిక చేశారు. ఈ నెల 13, 14 తేదీల్లో మండల స్థాయిలో ప్రదర్శనలు నిర్వహించి, వీటిలో ఉత్తమమైన 130 ప్రాజెక్టులతో జిల్లాస్థాయి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో ఇందులో వ్యక్తిగత 49, బృంద 60, ఉపాధ్యాయ విభాగంలో 21 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో ఉత్తమమైన తొమ్మిది ప్రాజెక్టులను ఈ నెల 28న వైఎస్సార్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రదర్శలకు ఎంపిక చేశారు.

విశేష స్పందన

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీ సంఖ్యలో ప్రదర్శనను తిలకించేందుకు వచ్చారు. ప్రాజెక్టులను పరిశీలించి.. సమస్యలకు ఎలా పరిష్కారం చూపాలో తెలుసుకున్నారు. ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులు వాటి ఉద్దేశాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కో-ఆర్డినేటర్ రంగమ్మ, డిప్యూటీ డీఈఓ హనుమంతరావు, కర్నూలు అర్బన్ ఎంఈఓ ప్రభావతమ్మ, రూరల్ ఎంఈఓ-2 వినోద్‌కుమార్, టౌన్ మోడల్ హైస్కూల్ హెచ్‌ఎం రాజకుమారి, కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, కార్పొరేటర్ మౌనికా రెడ్డి, వివిధ స్కూళ్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విద్యార్థులు శాస్త్రవేత్తలు ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బీవై రామయ్య అన్నారు. జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావడంతో ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసిందని, సరికొత్త ఆవిష్కరణలు చేసేలా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ప్రయోగాత్మక బోధన చేయాలని సూచించారు. డీఈఓ డాక్టర్ వి. రంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్టులు

- వ్యక్తిగత ప్రదర్శనలో హాలహర్వి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కె.పల్లవి రూపొందించిన ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్ చిన్నతుంబళం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి జి.భాస్కర్ రెడ్డి తయారు చేసిన హార్ట్ బీట్, కర్నూలు సంతోష్‌నగర్‌లోని మైనార్టీ బాలుర ఏపీఆర్ స్కూల్‌కు చెందిన ఎస్.కె మషీద్ రూపొందించిన పైథాగరస్ థీరమ్ ప్రాజెక్టులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.
- బృంద ప్రదర్శనలో.. నందవరం జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు బి.హనీష్, ఎస్.ఆనస్ రూపొందించిన మంకీ గన్, ఎమ్మిగనూరు మాచాని సోమప్ప జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన ఎన్.సాయిరేఖ, కె.గీత తయారు చేసిన గుడ్ అండ్ పూర్ కండక్టర్, పత్తికొండ మండలం పందికోన జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి.లక్ష్మీ ప్రియ, జి. అనూష రూపొందించిన గ్యాస్ లీకేజీ అలారమ్ ప్రాజెక్టులు బహుమతులు సాధించాయి.
- ఉపాధ్యాయ ప్రదర్శన విభాగంలో.. గోనెగండ్ల జెడ్పీ హైస్కూల్ బయోలాజికల్ టీచర్ విజయ్‌కుమార్ రూపొందించిన కన్‌స్ట్రక్టివ్ సైన్స్ టెక్నాలజీ, ఆస్పరి మండలం బసవనూరు యూపీస్కూల్ ఉపాధ్యాయుడు కె. నాగేష్ ద్రవ్యమానం-నాణెముల ప్రదర్శన, కోసిగి జెడ్పీహైస్కూల్ ఉపాధ్యాయుడు రమరణ తయారు చేసిన లో కాస్ట్ వేయింగ్ మెషీన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచి, రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి.

అడవి జంతువుల నుంచి రక్షణ



అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునే పరికరాన్ని తయారు చేశాను. పాత సైకిల్ కడ్డీ తీసుకుని దానికి సైకిల్ ట్యూబ్ నెక్‌ను టంకం వంటి పదార్థంతో వెల్డింగ్ చేయించాను. కడ్డీకి అమర్చిన నెక్ అడుగు భాగంలో మూడు అగ్గి పుల్లలను ఉంచాను. తొలగించిన సల్ఫర్‌ను వేసి అందులో ఇనుప మేకును అమర్చాను. మేకును దారంతో గట్టిగా బిగించాను. ఈ పరికరానికి అమర్చిన ఇనుప మేకు వైపు బండరాతిపై కొడితే పెద్ద శబ్దం వస్తుంది. దీంతో పొలాల్లోకి వచ్చిన అడవి జంతువులు పరారవుతాయి. ఈ పరికరం తయారీకి మా టీచర్ రాజు సహకారం అందించారు.

– కె.తాయన్న, దుద్ది జెడ్పీ హైస్కూల్, కోసిగి మండలం

గ్యాస్ లీకేజీపై అప్రమత్తం



వంట చేయడానికి వాడే సిలిండర్‌లో ఉండే గ్యాస్ వల్ల జరిగే నష్టాన్ని నివారించడానికి గ్యాస్ లీకేజ్ అలారమ్ పరికరాన్ని తయారు చేశాం. ఈ పరికరంలో ఐసీ సెన్సార్, బజర్ ముఖ్యమైనవి. సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజీ అయినప్పుడు సెన్సార్ దానిని గ్రహించి ఐసీ ద్వారా సిగ్నల్ వెలువడి బజర్ మోగుతూ ప్రమాదం నుంచి బయట పడేందుకు హెచ్చరికలు జారీ చేస్తుంది. ఇలాంటి వాటి వల్ల సులువుగా ప్రమాదాల నుంచి బయట పడేందుకు అవకాశం కలుగుతుంది.

– అనూష, లక్ష్మీ, పందికోన హైస్కూల్

ప్రత్యుత్పత్తిపై అవగాహన



ప్రత్యుత్పత్తిపై అవగహన పెంచేందుకు మట్టితో చిహ్నాలను తయారు చేశాం. మొదటి నెలలో పిండం నమూనాతో పాటు ప్రతి నెలా పిండాభివృద్ధి, గర్భంతో పిండం ఎదుగుదల గురించి తెలియచెప్పేలా ప్రదర్శన నిర్వహించాం. నెలలు నిండిన తరువాత పిండ స్వరూపం, ప్రసవం అయ్యే విధానం గురించి పూర్తి అవగహన కలిగేలా నమూనాను తయారు చేశాం. ఎస్.కె ఖరీమున్నీషా టీచర్ గైడ్‌గా వ్యవహరించారు.

– ఎం.స్పందన, ఎం.పల్లవి, అంబేడ్కర్ గురుకులం, దిన్నెదేవరపాడు

ఓజోన్ పొరను రక్షించుకోవాలి



వాతావరణంలో కాలుష్యం తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోంది. దీంతో ఓజోన్ పొర దెబ్బతినే అవకాశం ఉంది. దీని రక్షణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై ప్రాజెక్టు తయారు చేశాం. ఓజోన్ పొర దెబ్బతింటే సూర్యుడు నుంచి కిరణాలు నేరుగా పడి వివిధ రకాల క్యాన్సర్స్, ఇతర రోగాలు వచ్చే అవకాశం ఉంది. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలను పెంచాలి. అడవులను సంరక్షించాలి.

– పూజ, హరిప్రియ, ఏపీ మోడల్ స్కూల్, కోడుమూరు



మాట్లాడుతున్న మేయర్ బీవై రామయ్య

ఈఆర్‌సీ భవన నిర్మాణ పనుల తనిఖీ

- నాణ్యత పాటించాలన్న ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) ప్రధాన కార్యాలయ భవన నిర్మాణ పనులను ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి తనిఖీ చేశారు. శనివారం ఆయన నగర శివారులోని ఏపీ కార్బైడ్ ఫ్యాక్టరీ సమీపంలో చేపట్టిన పనులను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలుకు ఈఆర్‌సీ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని మంజూరు చేసిందని, ఈ భవన నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సౌకర్యాల కల్పన, వినియోగదారుల సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తేవాలని తెలిపారు. ఆయన వెంట ఈఆర్‌సీ టెక్నికల్ మెంబర్ రాంసింగ్, ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ సుబ్బరాజు, కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి, సివిల్ ఇంజినీర్లు భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులను తనిఖీ చేస్తున్న జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి

కర్నూలులో నేడు సామాజిక సాధికార యాత్ర

- హాజరు కానున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజాప్రతినిధులు
- సీఎం వైఎస్ జగన్ పాలనలో చేకూరిన మేలును వివరించనున్న నేతలు
- పాతబస్తీలో బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

కర్నూలు(రాజ్‌విహార్): బడుగు, బలహీన వర్గాల వారిని ఆత్మీయంగా పలకరించేందుకు వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు చేపట్టిన సామాజిక సాధికార యాత్ర ఆదివారం కర్నూలుకు రానుంది. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెలుగు నింపారు. ఆయా వర్గాల వారికి వివిధ పదువులు ఇచ్చి సమాజంలో గౌరవం కల్పించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని తరహాలో బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించి హామీలను పక్కాగా అమలు చేశారు. మంత్రి వర్గం మొదలు కొని ఎంపీటీసీ వరకు అన్నింటిలోనూ పెద్దపీట వేశారు. 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఛైర్మన్లుగా, డైరెక్టర్లుగా పదవులు ఇచ్చి చరిత్రలో నిలిచారు. అగ్రవర్ణాలతో సమానంగా అణగారిన వర్గాలు ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించారు. ఆయా వర్గాలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు.

నేడు కర్నూలులో పర్యటన ఇలా...

- ➡ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు కర్నూలు పాత బస్టాండ్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో మీడియాతో వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతారు.
- ➡ 3:30 గంటలకు అక్కడే ఉన్న అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీని ప్రారంభించి.. కింగ్ మార్కెట్, పూల బజార్, చిన్న మార్కెట్ మీదుగా వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వరకు చేరుకుంటారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజా ప్రతినిధులు మాట్లాడనున్నారు.

హాజరు కానున్న మంత్రులు

కర్నూలులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మేలును వివరించనున్నారు.

తలెత్తుకొని తిరిగేలా పదవులు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. వారు తలెత్తుకొని తిరిగేలా పదవులు ఇచ్చి గౌరవించారు. టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలో బడుగు, బలహీన వర్గాల వారు అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. అణిచివేతకు గురయ్యారు.

– బీవై రామయ్య, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు

విజయవంతం చేయాలి



రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఆయన అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా అవకాశాలు ఇచ్చారు. సామాజిక సాధికార యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రజలు భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

– ఎంఏ హఫీజ్‌ఖాన్, కర్నూలు ఎమ్మెల్యే

న్యాయమూర్తులకు అవగాహన సదస్సు



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి, జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ హరిహరనాథ శర్మతో జిల్లా న్యాయమూర్తులు

కర్నూలు (లీగల్): వివిధ చట్టాలపై జిల్లాలోని న్యాయమూర్తులకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసరావు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్, న్యాయమూర్తి వి.హరిహరనాథ శర్మ, విశ్రాంత జిల్లా జడ్జి పి.మోహన్‌రావులు సాక్ష్యాధారాల చట్టంలోని పలు అంశాలపై న్యాయమూర్తులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లాలోని జూనియర్, సీనియర్ సివిల్ జడ్జీలు, అదనపు జిల్లా జడ్జీలు పాల్గొన్నారు.

Group-2 / సచివాలయం
2nd - బ్యాచ్ ప్రారంభం - 18-12-2023 @ 9AM
డైలీటెస్ట్ & గ్రాండ్ టెస్టులు కలవు.
50% Fee Offer Upto Dec-20th
R.S.అకాడమి | బిర్లా కాంపౌండ్, కర్నూలు. Cell: 8367662991



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కర్నూలు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 79938 22444 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాణ్యం	రూ.1,095/-	మంత్రాలయం	రూ. 560/-
కోడుమూరు	రూ. 705/-	ఆదోని	రూ. 845/-
కర్నూలు	రూ. 895/-	ఆలూర్	రూ. 640/-
ఎమ్మిగనూరు	రూ. 590/-	పత్తికొండ	రూ. 875/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

17-12-2023
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

నల్లమలలో ప్లాస్టిక్ నిషేధం

మహానంది: నల్లమల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమల్లోకి తెస్తున్నట్లు నంద్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డి తెలిపారు. మహానందిలోని నల్లమల అటవీ ప్రాంతంలో శనివారం ఆయన పర్యటించారు. జనవరి 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ రహిత నల్లమలగా తీర్చిదిద్దుతామన్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, వినియోగించిన ప్లాస్టిక్ వస్తువులు పడేయవద్దని సూచించారు.

25న అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు

నంద్యాలటౌన్: నంద్యాల నుంచి అరుణాచల క్షేత్రానికి ఈ నెల 25వ తేదీన ప్రత్యేక సూపర్ లగ్జరీ సర్వీసు ఏర్పాటు చేశామని నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధరరావు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి ప్రయాణికుల సౌకర్యార్థం అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నామన్నారు. ఈ సర్వీసు సోమవారం ఉదయం 6 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి కాణిపాకం మీదుగా రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. మరుసటి రోజు మంగళవారం సాయంత్రం అరుణాచలం నుంచి బస్సు బయలుదేరి వేలూరు మీదుగా నంద్యాల చేరుకుంటుందన్నారు. కాణిపాకం, వేలూరు స్వర్ణదేవాలయాల్లో భక్తులు దర్శనం చేసుకోవడానికి వీలుగా బస్సును ఆయా క్షేత్రాల్లో నిలుపుతామన్నారు. ఈ సర్వీసుకు చెందిన టికెట్లను బస్టాండ్ లోని రిజర్వేషన్ కౌంటర్, apsrtconline.inలో బుక్ చేసుకోవచ్చని సూచించారు.

విద్యార్థుల వివరాల నమోదులో పొరపాట్లకు తావివ్వొద్దు

నంద్యాల(న్యూటౌన్): 10వ తరగతి విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ పరీక్షలకు నంద్యాల జిల్లా నుంచి హాజరయ్యే విద్యార్థుల నామినల్ రోల్స్‌లో విద్యార్థి వివరాలు, ల్యాంగ్వేజ్‌ల ఎంపిక, మాధ్యమం, సబ్జెక్ట్ కోడ్, ఒకేషనల్ కోడ్స్, ఐడెంటిఫికేషన్ మార్క్స్, పాస్‌పోర్ట్ ఫొటోపై విద్యార్థి సంతకం తదితర అంశాలలో తప్పులు లేకుండా ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో సరిచేసుకోవాలన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



ముక్కమల్ల గ్రామంలో జగనన్న కాలనీ ఆర్చ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఈఈ

సంజామల: గృహ నిర్మాణాలు వేగవంతం చేసుకునేలా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలని జిల్లా హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ముక్కమల్ల, ఆకుమల్ల గ్రామాల్లోని జగనన్న కాలనీలను డీఈ కృష్ణారెడ్డితో కలసి ఈఈ శనివారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ముక్కమల్ల గ్రామంలో జగనన్న కాలనీ వెల్‌కం ఆర్చ్ స్లాబ్ లెవల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. బిల్లులు కూడా సకాలంలో పడుతున్నాయని, లబ్ధిదారులు త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చైతన్య పరచాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

- ఆటోను ఢీకొన్న ఐచర్ లారీ
- లారీల మధ్యలో నుజ్జునుజ్జయిన ఆటో
- ఆటో డ్రైవర్‌తో పాటు ప్రయాణికుడి మృతి
- మృతులిద్దరూ బనగానపల్లె వాసులు



రెండు లారీల మధ్యలో నుజ్జునుజ్జయిన ఆటో



మృతి చెందిన ఆటో డ్రైవర్ భాస్కర్, ఇక్బాల్

బొమ్మలసత్రం: అతివేగం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వంతెనపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. గర్భిణిగా ఉన్న భార్యకు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని సొంతూరుకు తిరిగి వెళ్తున్న ఓ వ్యక్తిని మృత్యువు కబళించింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కూడా దుర్మరణం చెందాడు. ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్ తెలిపిన వివరాల మేరకు.. బనగానపల్లె పట్టణానికి చెందిన ఇక్బాల్ (36), ఆఫ్రిన్ దంపతులకు ఆప్స అనే రెండేళ్ల చిన్నారి ఉంది. ఇతను సొంతూరులోనే చెప్పుల దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆఫ్రిన్ రెండవ సారి గర్భం దాల్చి నాలుగు నెలలు నిండటంతో నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యురాలి వద్ద చూయించుకోవాలనుకున్నారు. ఈ క్రమంలో ఇక్బాల్‌తో పరిచయమున్న భాస్కర్ ఆటోలో కుటుంబంతో సహా బయలుదేరారు. నూనెపల్లి సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. నూనెపల్లి బ్రిడ్జి నుంచి ఆటో కిందకు వస్తుండగా ముందున్న లారీ బ్రిడ్జి కుడివైపుకు నెమ్మదిగా తిరుగుతుండగా భాస్కర్ ఆటోను నిలిపాడు. అంతలోనే వెనుక నుంచి వేగంగా వస్తున్న ఐచర్ వాహనం ఆటోను బలంగా ఢీకొని ఎదురుగా ఉన్న లారీ వద్దకు ఈడ్చుకెళ్లింది. దీంతో ఆటో రెండు లారీల మధ్య చిక్కుకుని నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ భాస్కర్ (42), ఇక్బాల్ (36) అక్కడికక్కడే మృతిచెందారు. ఇక్బాల్ భార్య ఆఫ్రిన్‌కు, కూతురు ఆప్సకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆటోలో చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపిన ఐచర్ వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

ప్రియురాలిని చంపి ప్రియుడు ఆత్మహత్య



విజయకుమార్(ఫైల్)

కర్నూలు(టౌన్)/నందికొట్కూరు: వివాహేతర సంబంధం ఇరువురి ప్రాణాలను బలిగొంది. ఈ ఘటన శనివారం కర్నూలు నగరంలోని వుడ్ ల్యాండ్స్ లాడ్జిలో చోటు చేసుకుంది. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న విజయకుమార్(35) వృత్తిరీత్యా అకౌంటెంట్. బీటెక్ పూర్తి చేసిన ఇతను పదేళ్ల క్రితం పట్టణానికి చెందిన ముస్లిం అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. మిడుతూరు మండలం నాగలూటికి చెందిన రుక్సానా(45)కు పట్టణానికి చెందిన కార్పెంటర్‌తో 2001లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. ఒకే కాలనీలో ఉంటున్న విజయకుమార్, రుక్సానా మధ్య ఏర్పడిన పరిచయం మూడేళ్లుగా వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయంలో పలుమార్లు గొడవలు జరిగినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కాగా శుక్రవారం ప్రియుడు రుక్సానాకు ఫోన్ చేసి కర్నూలులోని వుడ్‌ల్యాండ్స్ లాడ్జిలో ఉన్నట్లు చెప్పాడు. దీంతో బాబుకి ఆరోగ్యం బాగోలేదని కర్నూలుకు వెళ్లి ఆస్పత్రిలో చూపిస్తానని భర్తకు చెప్పి రూ.5 వేలు తీసుకుని బయలుదేరింది. అయితే కుమారుడిని ప్రభుత్వాసుపత్రి వద్ద వదిలి ఆమె కనిపించకుండా పోయింది. రాత్రి అయినా రాకపోవడంతో కుమారుడు కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. ఇదే సమయంలో ప్రియుడు విజయ్‌కుమార్ ఆమె కుమారుడికి ఫోన్ చేసి ఇద్దరం లాడ్జిలో ఉన్నట్లు సమాచారం ఇచ్చాడు. ఫోన్ పే ద్వారా రూ.300 అకౌంట్‌లో వేశాడు. అయితే ఏ లాడ్జి అనే సమాచారం లేకపోవడంతో కుమారుడు అన్ని చోట్ల వెతికాడు. చివరకు వుడ్‌ల్యాండ్స్ వద్ద పార్కు చేసిన ద్విచక్రవాహనాన్ని గుర్తుపట్టి లాడ్జిలో విచారించారు. విజయ్‌కుమార్ అక్కడే ఉన్నట్లు తెలుసుకుని రూమ్ వద్దకు వెళ్లి ఎన్నిసార్లు పిలిచినా తలుపు తెరువ లేదు. రూమ్ సిబ్బంది ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. శనివారం లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సైతం ఎంత ప్రయత్నించినా రూం తలుపులు తెరవకపోవడంతో బద్దలు కొట్టారు. ఇద్దరూ విగత జీవులుగా కనిపించారు.

ప్రియురాలిని చంపి ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఆధారాలు

ఈ ఘటన వివాహేతర సంబంధం వల్లే జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించాం. ఇరువురి మధ్య గొడవ జరిగి రుక్సానాను కత్తితో పొడిచి చంపాడు. ఆ తరువాత క్రిమి సంహారక మందు తాగి తనూ ఆత్మహత్య చేసుకున్నట్లు ఘటనా స్థలంలో ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. హత్య, ఆత్మహత్యకు సంబంధించి కారణాలపై విచారణ చేస్తున్నాం.

– మురళీధర్ రెడ్డి, మూడవ పట్టణ సీఐ

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఓ పుల్లయ్య

నంద్యాల: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ సేవలు ప్రశంసనీయమని జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ – 2023 నూతన కమిటీని డీఆర్‌ఓ, డీఈఓ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణతో పాటు ఉన్నత స్థాయి విద్యలు అభ్యసించే అవకాశం ఉందన్నారు. విపత్తులు సంభవించినప్పుడు స్కౌట్ విద్యార్థులు ముందుండి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గ్రూప్ ప్రారంభించాలని నూతన కమిటీ ప్రతిపాదించింది. స్కౌట్‌లో చేరిన విద్యార్థులకు ఐదు శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు ఐదేళ్లకు ఓసారి ఎన్నికలు జరుగుతాయని, ప్రతి పాఠశాల సభ్యత్వం కోసం రూ.300 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈవో బేగ్, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లియో ఆంటోనీ, చిన్నయ్య, స్కౌట్ మాస్టర్స్ గైడ్ కెప్టెన్, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భారత్ స్కౌట్స్ గైడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూర్పు లింగారెడ్డిని డీఆర్‌ఓ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షుడిగా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఉపాధ్యక్షులుగా జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, చీఫ్ కమిషనర్‌గా డీఈఓ సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

శ్రీశైలం ఘాట్ రోడ్డులో ట్రాఫిక్‌జాం

శ్రీశైలం: శ్రీశైలం – దోర్నాల ఘాట్ రోడ్డులో శనివారం సాయంత్రం దాదాపు గంటన్నర పాటు ఇరువైపుల వాహనాల రాకపోకలు నిలిచి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. దోర్నాల నుంచి శ్రీశైలం వస్తున్న బస్సు, శ్రీశైలం నుంచి తెనాలికి వెళ్తున్న కారు శిఖరేశ్వరం దాటిన తర్వాత బయ్యన్న సెలకు వెళ్లే మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. అయితే కారులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అయితే ప్రమాద స్థలంలో కారు రహదారి మధ్యలో నిలిచిపోవడంతో గంటన్నర పాటు 5 కి.మీ మేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భయం వీడితే ఏ భాషైనా సులువే



మాట్లాడుతున్న డాక్టర్ సరోజినీదేవి

మహానంది: భయం వీడి పట్టు సాధిస్తే ఏ భాషైనా.. ఎక్కడైనా సులువుగా మాట్లాడవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ సరోజినీదేవి తెలిపారు. ఆంగ్లంలో నాలుగు నైపుణ్యాలు అంశంపై నాలుగురోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం అంశాలపై నాలుగు రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ సరోజినీదేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ సబ్జెక్టులతో పాటు ఆంగ్లం నేర్చుకుంటే భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ముందు భయాన్ని వీడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఐడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, మెంబర్ ఎంఎస్ రాహుల్, ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నమ్మకాన్ని పెంచాయి – అక్షయ

నాలుగురోజుల పాటు ఇంగ్లిష్ బాషలో శిక్షణా కార్యక్రమం నాకు ఎంతో దోహదపడింది. కళాశాల అధ్యాపకులు, ట్రైనర్లు బోధించిన అంశాలు సులువుగా అర్థం అవడంతో పాటు నలుగురిలో మాట్లాడాలంటే కలిగే భయాన్ని పోగొట్టాయి. నాలుగు రోజుల పాటు నేర్చుకున్న జీవననైపుణ్యాలు నా మీద నాకు నమ్మకాన్ని పెంచాయి. ఇక నుంచి ఎక్కడైనా ఇంగ్లిషులో సులువుగా మాట్లాడగలననే నమ్మకం వచ్చింది.

అంబేడ్కర్ మార్గాన్ని అనుసరిద్దాం



మాట్లాడుతున్న చైర్మన్ విక్టర్‌ప్రసాద్

- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్



ఆవిష్కరించిన అంబేడ్కర్ నూతన విగ్రహం

నంద్యాల(అర్బన్): దేశ ప్రజల మధ్య ఉన్న అసమానతలు తొలగించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మార్గాన్ని అనుసరిద్దామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ అన్నారు. నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామంలో శనివారం సాయంత్రం అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఏ కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని, అందరివాడని అన్నారు. దేశంలో కులవివక్షతో దళితులు మగ్గుతున్నారన్న విషయాన్ని గుర్తించి సమాజంలో అంటరాని తనాన్ని సమూలంగా మార్చేసేందుకు మహనీయుడు ఎంతో కృషి చేశారన్నారు. అనగారిన వర్గాలు, దళితుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అంబేడ్కర్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశానికి అందించిన అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమైనవన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్‌కుమార్, నక్కా ఓబులేసు, మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్నపల్లెలో చోరీ

- ఒకే బంకులో మూడోసారి



ఆవేదన వ్యక్తం చేస్తున్న హుసేన్‌బీ

మహానంది: ఒకరిపై ఆధారపడకుండా చిన్న బంకు నిర్వహిస్తూ బతుకుతున్న ఓ వృద్ధురాలి బంకులో దుండగులు వరుస చోరీలకు పాల్పడుతున్నారు. బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన హుసేన్‌బీ పంక్చర్ షాపు నిర్వహించుకుంటూ పెట్రోల్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి దుకాణం తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. సుమారు 30 లీటర్ల పెట్రోల్‌తో పాటు రూ. 5వేల నగదు ఎత్తుకెళ్లారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో రెండు సార్లు ఇలాగే చోరీకి పాల్పడ్డారని, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలి మృతి

మహానంది: ట్రాక్టర్ అదుపుతప్పి ఢీకొనడంతో ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటన శనివారం బండిఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన రంగమ్మ (70) ఉదయాన్నే పాలుతెచ్చేందుకు వెళ్తుండగా.. ఓ ట్రాక్టర్ అదుపుతప్పి ఢీకొట్టి.. అనంతరం లక్ష్మిరెడ్డి ఇంటి గోడను గుద్దుకొని ఆగిపోయింది. ఈ సంఘటనలో రంగమ్మకు తీవ్ర గాయాలు కాగా కుటుంబసభ్యులు నంద్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్‌ఐ మల్లికార్జున ఆదేశాల మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

అనుమతి కొంత.. తవ్వేది కొండంత



పట్టా భూమిలో మట్టిని తరలిస్తున్న దృశ్యం

- నిబంధనలకు పాతరేస్తున్న కాంట్రాక్టర్
- ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు



గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్

జూపాడుబంగ్లా: కర్నూలు – ఆత్మకూరు నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు దక్కించుకున్న టీడీపీకి చెందిన ఓ కాంట్రాక్టర్ రైతుల పట్టాభూముల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. వైఎస్సార్‌జిల్లా మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్‌కు చెందిన పీఎస్‌కే కంపెనీ పనుల టెండర్‌ను దక్కించుకుంది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ యథేచ్ఛగా మైనింగ్ పాల్పడుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పారుమంచాల రెవెన్యూ పరిధిలో 10.40 ఎకరాల పొలంలో గ్రావెల్ తవ్వకానికి మైనింగ్ అధికారుల వద్ద అనుమతులు పొందానని చెబుతూ యథేచ్ఛగా నిబంధనలకు పాతర వేస్తున్నారు. మైనింగ్ నిబంధనల ప్రకారం పట్టా భూముల్లో, ప్రభుత్వ భూముల్లో కేవలం 2 మీటర్ల లోతుకు మించి తవ్వకాలు చేపట్టరాదు. అయితే ఈ కాంట్రాక్టర్ పది అడుగుల మేర గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. తవ్వకాల విషయంపై జూపాడుబంగ్లా తహసీల్దార్ పుల్లయ్య యాదవ్‌ను వివరణ కోరగా గ్రావెల్ తవ్వకానికి అనుమతి ఇచ్చామని, అయితే మైనింగ్ అధికారులు ఎన్ని క్యూబిక్ మీటర్లకు అనుమతి ఇచ్చారనే విషయం తమకు తెలిదన్నారు. జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఫోన్‌లో ఈ విషయంపై మాట్లాడేందుకు నిరాకరించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ నంద్యాల చెక్‌పోస్ట్ దగ్గరలో హౌస్, డూప్లెక్స్ హౌస్ & పుల్లయ్య కాలేజ్ దగ్గరలో 50 లక్షలు 2bhk నుంచి & వేదస్ షా లగ్జరీ డూప్లెక్స్ హౌస్ & పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ దగ్గరలో హౌస్ సేల్ కలదు. 90145 80500. [L-806257]

PLOT FOR SALE

■ స్కంద శ్రీ సాయి గార్డెన్స్, నన్నూరు గీతాంజలి కాలేజి దగ్గర హైవే వెంచర్ నందు ప్లాటు నెం: 21, & 22 తూర్పు ఫేస్ (30X45) అమ్మబడును. సంప్ర॥ 9391461566. [L-806284]

■ నంద్యాల టౌన్ ఫరూక్ నగర్ నందు 82x88 సైజు గల 14.80 సెంట్ల North Face Recidential plot అమ్మబడును. సంప్ర: 7989467395, 9014480517. [L-806259]

■ నెలసరి కంతులతో కర్నూలు – నంద్యాల రోడ్, తిప్పాయిపల్లె దగ్గర ఓపెన్ ప్లాట్లు కలవు. & ఓర్వకల్లు MRO ఆఫీస్ దగ్గర ఓపెన్ ప్లాట్లు కలవు. సంప్రదించండి: 99638 00314 [L-781194]

■ నెరవాడ RGM కాలేజి వెనుక గల 3 సెంట్ల ఓపెన్ ప్లాటు అమ్మకమునకు కలదు. సెల్: 96180 87999 [L-1162739]

■ నంద్యాల To ఆళ్లగడ్డ, NH-40కి ఆనుకొని, ఆళ్లగడ్డకు సమీపంలో కమర్షియల్‌గా ఉపయోగపడే 25 సెంట్లు స్థలం కలిగిన 2 ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు కేవలం 2.50 లక్షలు. సంప్ర: ఓనర్-9441071346. [L-822254]

PROPERTY FOR SALE

■ Commercial Property Shops for Sale @Krishna Nagar, Kurnool, 266 Sq.Yards. Contact : 9700906132 [HA-12582]

FLAT FOR SALE

■ Venkatadri Archade, 3 BHK, LUXURY FLATS, Venkataramana colony, Kurnool. CONT: Sri Balaji Builders. Cell: 90322 36086, 94402 20855. [L-781144]

HOUSE FOR SALE

■ నంద్యాల రోడ్డు అమ్మ హాస్పిటల్ కింద 60 అడుగుల రోడ్డుకి 5½ సెంట్లు ప్లాట్ 30x40 2 ఇల్లు తూర్పు ఉత్తరం కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్ర: 9483362843. [C-777277]

■ 3 BHK South Face LIC Office, వెనుకవైపు, విశ్వాసపురం నంద్యాల సెల్ నెం. 9704441253 అతి తక్కువ ధరలో 40 లక్షలు వె॥ 19xపొ॥ 60. [C-777276]

■ House for Sale: 2.75 cents, Ground Floor and pent House. North Face. Abbas Masjid Lane, Abbas Nagar. Kurnool. Contact No: 9866674163. [L-806282]

TO - LET

■ కర్నూలు–డోన్ రోడ్డు, వెంగన్న బావి దగ్గర బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. మరిన్ని వివరాలకు సంప్రదించండి. సెల్: 8121650278. [L-822255]

■ కర్నూలు బళ్లారి చౌరస్తా దగ్గర, రిలియన్స్ మార్ట్ దగ్గర, ఎల్లమ్మ గుడి ప్రక్కన 4000sft గల బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9550059250. [L-822253]

SERVICES

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ గద్వాల వాసికి బలిజ: 31Y/5.8H/ Qly: డిగ్రీ, జీతం: 50,000/-P.M., కోటి ఆస్తి గల వరుడికి వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. సంప్ర: 94401 22661. [L-822251]

DRIVING SCHOOL

■ ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్: స్త్రీలకు మాత్రమే. 2 వీలర్ డ్రైవింగ్ (స్కూటీ) నేర్పించబడును. 10 సం॥ల అనుభవం గల వారిచే శిక్షణ. సంప్ర: కర్నూలు. సెల్: 79972 71644. [L-781186]

HEALTH CARE

DENTAL

■ EHS DENTAL సౌకర్యం కలదు. రాజా మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ రెండవ అంతస్తు (లిఫ్ట్ ఉంది), మెడికేర్ హాస్పిటల్ పైన, opp-బాలాజి హాస్పిటల్, 1వ లైను, N.R.పేట, కర్నూలు-7416302199 [L-798924]

ORTHOPEDIC SURGEON

■ డా॥యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 – 228666, 83412 98666 [L-781173]

GENERAL & LAPROSCOPIC SURGEON

■ కార్తీక్ హాస్పిటల్, సంకేసుల రోడ్, కర్నూలు. సంతాన సమస్యలు, స్త్రీ వ్యాధులు, జనరల్, బి.పి, షుగర్ వ్యాధులకు ఉత్తమ చికిత్స. EHS సౌకర్యం కలదు. డా॥ యస్.చంద్రశేఖర్, M.D. ఫిజిషియన్, డా॥పార్వతీదేవి, M.D.,DGO., స్త్రీ వ్యాధి, ల్యాపరోస్కోపి నిపుణులు. టైమింగ్స్:10-8PM, 08518-226162 [L-781145]

GYNECOLOGY

■ డా॥కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-781148]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళీ రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-781147]

GENERAL & LAPROSCOPIC SURGEON

■ KGN మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, KVR గార్డెన్, వడ్డేగేరి, కర్నూలు. ఆరోగ్య శ్రీ ద్వారా అపెండిక్స్, మొలలు, హెర్నియా, థైరాయిడ్, కాలికి క్లోమాలు, ఆర్థోపెడిక్, యూరాలజీ,ENT, సర్జికల్ గ్యాస్ట్రో, మొ॥ శస్త్ర చికిత్సలు చేయబడును. 93463 48653 [L-781146]

WANTED

■ కర్నూలు నగరంలో నూతనంగా ప్రారంభించబడుతున్న హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. సెల్:7799170419. [L-806283]

■ కర్నూలు జిల్లా కాల్వబుగ్గ దగ్గరలో గల మత్రాం ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 12000/- రూము+ భోజనం. Qly: 10-Degree. 95817 76921, 95817 76923 [L-1162738]

■ కర్నూలులోని ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు రూంబాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, 4 వీక్లీ ఆఫ్‌లు, భోజన సదుపాయం కలదు. 83419 57788. [L-781188]

■ కర్నూలు సంతోష్ నగర్, మౌర్య ఇన్ సర్కిల్, క్రిష్ణానగర్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. 8 గం॥లు డ్యూటీ. వివరాలకు సంప్ర: 8341957788. [L-822252]

■ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను: Qly: 10th పాస్, ఆపైన పార్ట్‌టైమ్ జాబ్, B.sc కంప్యూటర్స్ వారికి ప్రాధాన్యత. KGN జిరాక్స్ & ఇంటర్నెట్, భూపాల్ కాంప్లెక్స్, కర్నూలు. సెల్: 9700789165, 08518-227933. [L-781184]

■ WANTED EM TEACHERS FOR VIII to X (PS). (FT/PT) B.TECH CANDIDATES ALSO ELIGIBLE. SHRI ADITHYA SCHOOL, KALLUR. Cell: 9490130596. [L-372]

■ WANTED FACULTY TO TEACH ALL SUBJECTS CONT: SRI SITHARAM COLLEGE OF NURSING OPP: APSRTC BUS STAND KNL. CELL: 9052187566. [L-373]

■ WANTED Experienced Qualified Teachers for English, Social & Biology for higher classes. Keerthi High school, kavadi street, old town, Kurnool. Cell: 89850 24254. [L-781200]

■ WANTED DUTY DOCTOR: BUMS, BHMS, BAMS, MBBS. Dr.Kailash's Clear Skin Hair and Laser Centre, Vidya Nagar, KURNOOL. CONT: 9393827032. [L-781141]

■ అర్జెంట్‌గా కావలెను: ప్రముఖ MNC కంపెనీలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలయును. క్వాలిఫికేషన్: ఏని డిగ్రీ, జీతం: 15,000 నుండి 18,000, సెల్: 9063222981, 9063222986, 8500619888, 9063222980. [L-806280]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-4, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్: 93914 51032 [V-797029]

■ కర్నూలు జిల్లా, నంద్యాల, నందికోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్ నందు పనిచేయుటకు 1)బిజినెస్ ఎగ్జిక్యూటివ్ మరియు 2) స్టోరేజ్ క్లర్క్ పై రెండు పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. : 9394838383 [G-77]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర: 9573633520, 9059633520. [M-1221888]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18k. ఫోన్: 9160900024 / 9640400073. [HA-953]

■ కన్సల్టెన్సీ కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 7995365999 [HA-951]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడికేర్‌టేకర్స్, లేడినర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యాభర్తలు కావలెను. ఫోన్ 9391036931, 9246585901. [HA-12583]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

నాలుగు లైన్లకు రూ.	:	300/-
అదనపు లైనుకు రూ.	:	75/-
క్లాసిఫైడ్ డిస్‌ప్లే (Sq.Cm) (Width: 3.7 Cms, Height Minimum 3 Cms.)	:	215/-

5% GST అదనం

మరిన్ని వివరాలకు సంప్రదించండి
94412 10725, 94909 94349, 97050 13331
వివరాలకు : యూనిట్ కార్యాలయం, భారత్ గ్యాస్ ఫిల్లింగ్ ప్లాంట్ ప్రక్కన, నేషనల్ హైవే-7, లక్ష్మీపురం, కర్నూలు.